తొలి ఆధునిక తెలుగు కథ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా

# దీపావళి కథల పోటీ!

## రు. 15,000/- + 6,000/- బహుమతులు!

**తె**లుగు కథ శతవార్షికోత్సవాలు గత సంవత్సర కాలంలో ఎందరో ఎన్నో విధాలుగా తమకు తోచిన రీతిలో అంగరంగ వైభోగంగా నిర్వహించారు. పరిమితుల మేరకు 'రచన' కూడా ఆ దిశగా అడుగులు వేసింది. అంతటితో ఆగిపోకుండా భవిష్యత్తులో కూడా ఆ వరవడిని కొనసాగించాలనే తపనతో ఉంది.

## అందులో భాగమే ఈ ప్రత్యేక కథల పోటీ!

తెలుగు కథాసాహిత్యాన్ని సుసంపన్నం చేయబూనిన ప్రయత్నాలలో ఇది మరొక ముందడుగు కాగలదు. తగినంత సమయం ఇవ్వబడింది కాబట్టి కథకులందరూ ఇతోధికంగా - స్వేచ్ఛగా - కృషి సల్పి ఈ పోటీ ద్వారా మరిన్ని గొప్ప కథలను తెలుగు పాఠకులకు అందించాలన్నది మా అభిలాష!

*కథల పోటీకి సూచనలు :*

- ***కథావస్తువుని బట్టి కథ నిడివి కాబట్టి పేజీల పరిమితి లేదు.***
  *అలాగని నవలికలుగా రూపాంతరం చెందిన కథలను పోటీకి పంపరాదు.*
- *రు. 3,000/- చొప్పున ఐదు కథలకు సమాన బహుమతులు.*
  ***వాటిలో మొదటి మూడు కథలకు రు. 3,000/-; రు. 2,000/-; రు. 1,000/- చొప్పున ప్రత్యేక బహుమతులు.***
- *కథావస్తువు ఏదైనా కావచ్చు. సమకాలీన జీవితాన్ని, మానవత్వపు విలువల్ని ప్రస్ఫుటింపజేసేవిగా ఉండాలన్నది మా అభిమతం. అలాగని కథలు కేవలం సీరియస్‌గా రాయబడాలన్నది కొలమానం కారాదు. విలువల్ని విడనాడకుండా ఆహ్లాదకరంగానూ రాయవీలుంటుంది గదా!*
- *బహుమతి పొందిన కథలు కాక, మా పరిధుల మేరకు, ప్రచురణార్హం అనుకున్న కథలు 'రచన'లో సాధారణ ప్రచురణకు అంగీకరింపబడతాయి. వాటికి ఎలాంటి నగదు పారితోషికమూ ఉండదు.*
- *అను ; ఐలీప్ ; లేఖిని; యునికోడ్ ; విజన్ - చిత్ర, మేఘన ; బరహా; శ్రీలిపి లలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చు - కాని హార్డ్ కాపీలు కూడా తప్పనిసరిగా పంపాలి.*
- *తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్లను జత చేసిన కథలు మాత్రమే, ప్రచురణకు అంగీకరింపబడని సందర్భంలో, త్రిప్పిపంపడం జరుగుతుంది.*
- *బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.*
- *పోటీ ఫలితాలు, బహుమతులు అందజేస్తున్నవారి వివరాలు దీపావళి (నవంబర్) సంచికలో.*

*కథలు పంపాల్సిన చిరునామా :*

'రచన' ఇంటింటి పత్రిక, 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్- 500 044.

**కథలు అందాల్సిన చివరి తేదీ : 10 జూలై, 2010**

రచన ఇంటింటిపత్రిక

సంపుటి:10
సంచిక :4
జూలై: 2010

212

పేజీలు : 100
వెల :
రూ.25/-

ముఖచిత్రం : **అన్నమయ్య వదం** ముఖచిత్రం : బాలి

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్:(ఆ):040 - 2707 1500 :: (ఇ):040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

**సంపాదకీయం.....** 5

**ప్రత్యేకరచన :** మనమెవరో మనకి తెలుసా?
- మైనంపాటి భాస్కర్ 30

## కథలు

అనగనగా ఒక మంచి కథ ::
పప్పణ్ణం ఎప్పుడూ?
- వేటూరి సుందరరామమూర్తి 24
అనువాద కథ :: కారణం
- తమిళం : ఇందిరా పార్థసారధి
- తెలుగు ; గౌరీ కృపానందన్ 27
కథాపీఠం కథ :: నీలి వెన్నెల
- ఇంద్రగంటి జానకీబాల 34
చివరకు మిగిలినది - గంటి భానుమతి 39
ఆశీర్వచనం - అరుణ నిష్ఠల 43
జీవనహేల - 'శివాని' 48
బోడి సరదా ఆట - సాయిలక్ష్మి 57
సగటు మనిషి కథ - గరిమెళ్ల సూర్యకాంతి 61
కథాపీఠం కథ :: అనగనాగా ఒక మహారాణి
- ఎన్. అనూరాధ 76
బంధితుడు - ఓల్గా 85

## శీర్షికలు

ఉత్తరరచన 6
పజిలింగ్ పజిల్ - 212
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 75
కథాగతం-1 : కథ ఎట్లా ఉండాలె? : ఫలితాలు 82
రచనాసమీక్ష - పి.వి.ఆర్. 94

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా....
- వసుంధర 12
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు .....**
**కె.రజని ; ఎమ్మెస్వీ గంగరాజు ; వివిన మూర్తి ;**
**వాణిశ్రీ ; ఎలక్ట్రాన్ ; శిరంశెట్టి కాంతారావు తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

**సంపాదకుడు**
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

26-6-2010 నాటి 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వచ్చిన ఓ ఉత్తరంలోని అంశాలు మనలో చాలామందిలో గూడుకట్టుకుని ఉన్న ఆలోచనలకు అక్షరరూపం. దాన్లోని ఆవేదన, ఆక్రోశం అనంతం! విజ్ఞులు ఆలోచించదగ్గవి – ఆలోచిం చాల్సినవీనూ! 'ఇలాంటి విజ్ఞాపనలూ, సూచనలూ ఎన్ని చేస్తే ఏం లాభం – అధినాయకులు పట్టించుకోరుగదా' అనే నిర్లిప్తత, నిరాసక్తత సామాన్యులం దరిలోనూ గూడుకట్టుకొని ఉంది. ఫలితంగా 'యధా రాజా – యధా రాజా' సూత్రం మాత్రమే అమలులో ఉంది. ఇందుకు ఏ వర్గనాయకులూ అతీతులు కారన్నది నిత్య సత్యం! దీనికి కొంతలో కొంత అడ్డుకట్ట వేస్తున్నది 'హంగ్' పాలనలే! పూర్తి ఆధిక్యంలో ఉన్నచోట్ల మాత్రం చక్రం తిప్పే వారిదే యిష్టారాజ్యం.

ఈ పేర్లు మార్చడం విషయంలో కొందరు సాహిత్యకారుల ఆలోచనలూ, కోరికలూ చిత్రంగానే ఉంటున్నాయి. విజయనగరం జిల్లాకి గురజాడ జిల్లా అనీ, గోదావరి జిల్లాకి వీరేశలింగం జిల్లా అనీ, కడప జిల్లాకి బ్రౌన్‌దొర జిల్లా అనీ పేర్లు మారిస్తే బాగుంటుందా? ఆ ప్రముఖులు ప్రముఖులే – కానీ ఇప్పుడున్న పేర్ల సార్వజనీనత, ఔచిత్యం మరింత గొప్పది గదా!

నాగార్జున సాగర్ ఉన్న జిల్లాకు ఆ పేరు పెడితే అనౌచిత్యం ఉండదుగానీ, ఎవరో ఒక వ్యక్తి పేరు పెడతామంటే అందులో ఔచిత్యం పాలు ఎంత?

ఇందుకు జాతి సంపదతో నడిచే విద్యాసంస్థలు కూడా మినహాయింపు కాకపోవడం మన దురదృష్టం!

మరికొంత కాలం సాగితే ఈ జాడ్యం రాష్ట్రాల పేర్లకీ – ఆఖరి దేశం పేరుకీ కూడా సోకుతుందేమో!! చివరి భారతదేశం కాస్తా .......లాండ్ అయిపోతుందేమో!

ఇలా ఎన్నయినా చెప్పుకోవచ్చు. కానీ, సంపూర్ణాధికారం చేజిక్కించుకున్న వారు ఆడిందే ఆట – పాడిందే పాట! ఆ సంపూర్ణాధికారం మరొకరి చేతికి చిక్కితే మళ్లీ అదే ఆట – పాట పునరావృతమౌతుంది. సందేహం లేదు!

సగటు మనిషి మాత్రం ఎప్పటికీ ఆవేదనతో ఆక్రోసిస్తూనే ఉంటాడు మరి!

[signature]

**212**

## పాలకుల పేర్లు పట్టణాలపై రుద్దకండి

జనవాక్యం janavakyam

రెవెన్యూ జిల్లాలకు రాజకీయ నాయకుల పేర్లు పెట్టడం సమంజసం కాదు. ఆ పేరు ఒక పార్టీకి మాత్రమే చెందినది; ఆ పార్టీవారు మొత్తం జనాభాలో సగం కూడా ఉండరు. అంటే చిన్న సమూహానికి చెందిన నాయకుడిని మెజారిటీ ప్రజల నెత్తిన రుద్దినట్లవుతుంది. 1947కు పూర్వం, బ్రిటీష్ వారిని భారత్ నుంచి వెళ్లగొట్ట డానికి ఎందరో త్యాగం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో సగటు నైతిక ప్రమాణం అన్ని రంగాల్లోనూ పడిపోయిఉందని, ముఖ్యంగా రాజకీయాల్లో మరీ అధ్వాన్నస్థితి అని అందరూ ఎరిగినదే! ఇలాంటి స్థితిలో రాజకీయ నాయకుల పేర్లు జిల్లాలకు, ముఖ్యమైన విద్యా సంస్థలకు పెట్టడం సరికాదు. వైద్యశాస్త్రానికి సంబంధం లేని వ్యక్తి పేరు; వైద్య విశ్వవిద్యాలయానికి పెట్టడం ఉచితమేనా? అమెరికాలో ఆంధ్రుల కీర్తిని నిలబెట్టిన ప్రముఖ వైద్యులు యల్లాప్రగడ సుబ్బా రావు పేరు వైద్య విశ్వవిద్యాలయానికి పెడితే అందరూ హర్షిస్తారు. కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్‌గాంధీ హైదరాబాద్ పర్యట నలో ఆ మధ్య 'అన్ని సంక్షేమ పథకాలూ మా నాన్నగారి పేరేనా? అని నిష్పక్షపా తంగా చేసిన విమర్శ విజ్ఞులందరికీ గుర్తుండాలి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల పేర్లు ఉమ్మడి ప్రజా వ్యవస్థకు ఆపాదించడం సంకుచితమే అవు తుంది. రాజకీయాల్లో చేరిన తర్వాత వేలకొలది కోట్లను దోచుకుంటున్న ప్రబుద్ధు లు, హత్యలు, దోపిడీలు, భూ కబ్జాలు చేస్తున్న వారు– వీరు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న వారైనా, వీరి పేరున జిల్లాలు, విద్యాసంస్థలు, సంక్షేమ పథకాలు, నాలుగు రోడ్ల కూడలి స్థలాల్లో శిలా విగ్రహాలు స్థాపించడం శోభస్కరం కాదు. ఇది భావి యువతకు మార్గదర్శకం కాదు. ఒక రెవెన్యూ జిల్లా ముఖ్య పట్టణమేదో, ఆ పేరుపైనే ఆ జిల్లా ఉండనీయండి. నిజజీవితంలో స్వచ్ఛమైనవాడు, అక్రమంగా ఆర్జనలు చేయనివాడు, యధార్థవాది ఇలా ఉత్తమ లక్షణాలున్న వారు ఆదర్శ ప్రాయులు. అలాంటి వారి పేర్లు పథకాలు, విద్యా సంస్థలు, ఇంకా ప్రధాన రహదా ర్లు, వీధులకు, కాలనీలకు శోభనిస్తాయి. అంతేకాని అధికారం చేతిలో ఉంది కదా అని తమ ఇచ్ఛానుసారం వ్యవహరిస్తే; అధికారం మారిన తర్వాత వచ్చే వారు తమ ఇచ్ఛానుసారం ప్రవర్తించవచ్చు కదా! ఆలోచించండి!!

–ఎస్.బి.ఆర్.కె. భాను, శ్రీకాకుళం

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



Dear Sri Sai garu,

I once again congrtulate you for bringing out such a nice monthly as Rachana. The latest issue is really superb. It took me to my childhood days during which I like many others ( as Vasundhara ) used to wait for receiving Chanda- mama month after month and read the serial at once. For several years we never knew that all the serials were written by a great man called Sri Subrahmanyam. His simplicity is really unparelelled. I had been to US and Europe for few months. However I never missed reading Rachana.

With all good wishes,

*Durvasula Dakshinamurty (Visakhapatnam)*

Whenever I receive *RACHANA*, I feel so guilty because you and your editorial team are working so hard to make the magazine lively with creative ideas and I do not find time to write a few words about your efforts. May, 2010 and June , 2010 issues contain wealth of information about Sri Dasari Subrahmanyam garu and Veturi garu.

Because of modern culture we are encouraging English language at the expense of our Mother Tongue Telugu (sorry I forgot to write Telugu grammatically for which I am ashamed).

Though I feel that Telugu will vanish one day, *Rachana* gives me hope that it is not going to be so. Again thank you Sir for producing a wonderful magazine.

*Dr. K. Nagaiah (Hyderabad)*

శ్రీశ్రీ మరణవార్త వినగానే ఒక్కసారిగా అదిరిపడ్డ విశాఖ సాహితీవేత్తలందరూ ఆరోజు సాయంత్రమే గుప్తా బ్రదర్స్ బుక్ షాప్ మెడమీద అప్పటికప్పుడు సమావేశం ఏర్పాటు చేశారు. మా సిస్టర్ భానుశ్రీతో పాటు నేనూ వెళ్ళాను. అదిగో – అపుడే నేను మొదటిసారిగా రామకోటిగారిని చూసింది. లేచి నిలబడి టకాటకా శ్రీశ్రీ గురించిన అనేక విషయాలు అందరికీ తెలియనివి – ఎన్నో చెప్పారు. విశాఖని ఎంత గానో ఇష్టపడ్డ శ్రీశ్రీ యొక్క శిలావిగ్రహాన్ని నగర నడిబొడ్డున ప్రతిష్ఠింపచేయాలని సజెస్ట్ చేసారు. చివరికి ఆయన కోరిక సాకారం అయింది.

తర్వాత నేను ‘లా’ పాసయి ప్రాక్టీసుకి కోర్టుకి వెళ్తూనే రామకోటిగారితో పరిచయం పెంచుకొని అనేకానేక విషయాలు ఆయన దగ్గర తెలుసుకున్నాను. ఎప్పుడూ ఎక్టివ్‌గా, ఎలెర్ట్‌గా ఎప్పటికప్పుడు మారిపోయే ‘లా’ గురించి, న్యూ ఎమెండ్‌మెంట్స్ గురించి టచ్‌లో ఉండేవారు. నిత్య లా స్టూడెంట్‌గా ఉండేవారు. జ్యుడిషియరీలో జరిగే అన్యాయాల గురించి, జడ్జీల తీరుతెన్నుల గురించి న్యాయవాదుల సమర్ధత, అసమర్ధతల గురించి ఎంతో చక్కగా విశ్లేషించి చెప్పేవారు.

వంశపారంపర్యంగా వచ్చి రాజరికపు కాంగ్రెస్ పార్టీని నిరంతరం దుమ్మెత్తి పోసేవారు. ఎన్‌టిఆర్ తెలుగుదేశం ప్రభుత్వంతో రాష్ట్రంలో మార్పులు జరిగి చక్కటి పరిపాలన వస్తుంది అనే హోప్‌తో ఉండేవారు.

అట్ ద సేమ్ టైమ్ ఆయనలో ఒక మంచి కవి, రచయిత దాక్కొన్నారు. అపుడపుడు బయటకి వచ్చేవారు.

ఏదైనా నచ్చిన విషయాన్నిగాని, చూసిన దృశ్యాలనిగానీ వర్ణిస్తూ ఆశువుగా కవిత్వం చెప్పేసేవారు. కోర్టులో జూనియర్ అమ్మాయిల్ని ఎంతో ఆత్మీయంగా, అభిమానంగా చూడడం ఆయనకే చెల్లింది. నేనూ అలాగే ఆయన అభిమానాన్ని చూరగొన్నాను. ఆయన వర్క్ చూసుకుని వచ్చి, “దామ్మా అలా కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం” అని కోర్ట్ సెంటర్‌లో కాఫీ సిప్ చేస్తూ భలే భలేగా హ్యూమరస్‌గా, ఎంతో ఇంటలెక్చ్యువల్‌గా గలగల మాట్లాడేవారు. స్త్రీలని గౌరవించటంలో ఆయనకి ఆయనే సాటి. ఆయన తల్లిని, భార్యని గౌరవించే తీరు ఆశ్యర్యకరం!

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్ధ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. ‘వెన్నముద్దలు’ రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ‘గుడి’ (నవల), ‘నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ’ (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా ‘రచన’లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్ధ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. జూన్, 2010 ‘రచన’లో స్తలాభావం వలన తగినన్ని కథలు ప్రచురింపలేక పోయిన కారణంగా* ***‘అతడు – ఆమె’ : బాలి*** *కథను మాత్రమే బహుమతికి అర్హమైనదిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకుడికి అభినందనలు! వచ్చే సంచికలో మూడు కథలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని మనవి! బహుమతి ప్రదాత అందజేసిన చెక్కును కథారచయితకు పంపడం జరిగింది.*

*– సంపాదకుడు*

ఆయన కథలు సామాజిక దృక్పథానికి దగ్గరగా, అన్ని వర్గాల వారు చదివి ఆనందించగలిగేవిగా సింపుల్ లాంగ్వేజిలో ఉన్నప్పటికీ ఎంతో ఉన్నతంగా ఉండేవి.

మేమంతా కోర్ట్ బార్ రూమ్‌లో ఒకే వరసలో కూర్చునేవాళ్ళం. ఆయన కోర్టుకి రానినాడు ఏదో వెలితిగా ఉండేది.

మంచి క్రిటిక్. దేనినైనా విమర్శించడంలో ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. దేనినైనా ప్రశంసించడంలోనూ అదే శైలి.

సో, ఆయన బ్రెయిన్ ఒక షార్ప్ ఎడ్జెడ్ నైఫ్.

సాహితీవనంలో మరో కుసుమం రాలిపోయింది.

బాధ పడడం తప్ప ఏం చేయగలం?

నివాళులర్పించడం తప్ప.

– *వై. ఉషాకిరణ్ (కాకినాడ)*

మార్చి – 2010 సంచికలో మా కథ *'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే!'* ను ప్రచురించి ఆ కథను అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయల బహుమతికి ఎంపిక చేసి బహుమతి మొత్తాన్ని (రూ. 558/–) పంపించినందుకు కృతజ్ఞతాభివందనాలు!

*'రచన'* మకుటంతో ఏప్రిల్–మే, 2010 సంచికగా మీరు వెలువరించిన *'పెద్ద చందమామ'*ను చదివి ఎంతో మందిలానే నేనూ బాల్యస్మృతుల్లోకి వెళ్ళిపోయాను.

*'చందమామ'* చదివిన ప్రభావంతో ఎనిమిదేళ్ళ వయసప్పుడు కాగితం, కలం తీసుకుని, *'అనగనగా విజయసేనుడనే రాజు అనంగ రాజ్యాన్ని పరిపాలిస్తూ ఉండేవాడు. అతనికి ఇద్దరు కుమారులు. పెద్దవాడి పేరు అమరసేనుడు. చిన్నవాడి పేరు శూరసేనుడు.....'* – అంతవరకూ వ్రాసి, *'ఆ తర్వాతేం రాయాలమ్మా...!?'* అని మా అమ్మగార్ని అడిగిన చిన్ననాటి వైనాన్ని పదే పదే గుర్తుకు తెచ్చిందీ సంచిక.

శిఖిముఖీ, ఖడ్గవర్మా, జీవదత్తుడూ...వగైరా ఎన్నో పాత్రల పేర్లు *'చందమామ'* గుర్తొచ్చినపుడల్లా గుర్తుకొచ్చేవి. ఎన్నో వ్యయప్రయాసల కోర్చి మీరు తయారు చేసిన సంచిక *'చందమామ'* అభిమానుల్ని ముగ్ధుల్ని చేసే విధంగా ఉంది.

*'చందమామ'* గురించి తెలియని కొద్దిమంది పాఠకులూ, రచయితలూ (అసలుంటారా....?) ఎవరైనా ఉంటే ఈ సంచిక చదివాక, అంతవరకూ చందమామ' గురించి తెలియ(తెల్సుకో)నందుకు ఎంతో చింతించి ఉంటారు – నిస్సందేహంగా. కారణాలేవైనా శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారు ఇంతకాలం అజ్ఞాతం(గా)లో ఉండిపోవడం ఎంతో శోచనీయమూ, బాధాకరమూ కూడా!

మీ పట్టుదల, శ్రమా, కృషీ వలన....*'రచన'* పాఠకులకు ఆ లోటు తీరింది. బృహత్కార్యానికి పూనుకున్న మీరూ, దానికి కారకులైన కీ॥శే॥ సుబ్రహ్మణ్యంగారూ, సంచిక ఈ విధంగా తయారుకావడానికి దోహదం చేసిన అనేకమంది సాహితీ మిత్రులూ – అందరూ ధన్యులే!

– *'సీతాసత్య' (మినుములూరు)*

జూన్ *'రచన'*లో దాసరి సుబ్రహ్మణ్యంగారిని స్మరించుకుంటూ నాయుని కృష్ణమూర్తిగారు రాసిన *'చెట్టెక్కిన బేతాళుడు'* చాలా చాలా బావుంది. (వంశీ సినిమా *'మహర్షి'*లో *'సుమం ప్రతి సుమం సుమం – వనం ప్రతి వనం వనం – జగం అణువణువున కల కలహం.....'* అన్న బహుళప్రాచుర్యం పొందిన పాట రాసింది నాయుని కృష్ణమూర్తిగారే!).

దాసరిగారి ఆత్మాభిమానం, ముక్కుసూటితనం వెల్లడించే సంఘటనలను ఈ రచన ద్వారా తెలుసుకోగలిగాను.

దాసరిగారితో తొలి పరిచయాన్ని వర్ణించిన తీరు ఎంత బావుందంటే... ఆ దృశ్యాలు కళ్ళకు కట్టినట్టు అనిపించింది. ఆయన దగ్గర్నుంచి ఆ జానపద సీరియల్ కాగితాలను తీసుకునివస్తూ వాటిని వీధి దీపం కింద నిలబడి తాను చదివిన సంగతిని చాలా హృద్యంగా రాశారు.

*'ప్రెస్ లో కంపోజింగ్‌కు ఇచ్చేటప్పుడు సుబ్రహ్మణ్యంగారు రాసిన కాగితాలు ఉండేవి కావు. డిటెక్టివ్ నవలా రచయిత విజయబాపినీడు గారు ఇంకెవరితోనో కాపీ చేయించేవారు'* అని రాయటంలో వ్యంగ్యం అద్భుతం!

దాసరిగారి పేరు *'చందమామ'*లో ఎటూ రాదు. *'బొమ్మరిల్లు'*లో ప్రచురించటానికా..... వీలే లేదు. అంతటి గొప్ప రచయితకు ఎంతటి దురవస్థో కదా.....! ఇక ఆ గుర్రప్పందాల సరదా ఏమిటో... ఆ కేవీఆర్ భక్త (*'అందాల రాశి'* సినిమా దర్శకుడీయన)గారికీ – ఈ ఇద్దరికీనూ.

*'బొమ్మరిల్లు'*లో వచ్చిన దాసరిగారి జానపద సీరియల్ *'మృత్యు లోయ'* అని రాసివుంటే దాసరిగారు ఆ రచన చేశారనడానికి ఓ చారిత్రక ఆధారంగా నిలిచేది. ఏమంటారు కృష్ణమూర్తిగారూ?

అసలీ ప్రత్యేక రచన దాసరిగారి సంస్మరణ సంచికలోనే వచ్చివుంటే నిండుగా ఉండేది. దాసరిగారు *'చందమామ'*లో పనిచేయటం తప్ప, ఆయనకు బేతాళ కథలతో నేరుగా సంబంధం లేదు కాబట్టి *'చెట్టెక్కిన బేతాళుడు'* శీర్షిక మాత్రం నప్పలేదనిపించింది.

శాయిగారు 67లో *'ఆంధ్రజనత'*లో రాసిన కొసమెరుపు కథ *'మెట్లు'*– భలే ఉంది. దానికి చంద్ర వేసిన అలనాటి బొమ్మ కూడా!

వేటూరిగారి రూప వర్ణచిత్రం ముఖచిత్రంగా ఇవ్వటం సముచితంగా ఉంది. ఆయన చిట్టచివరి తాజా కథనూ, రచనా విశేషాల విశేష వ్యాసాలనూ అందించినందుకు ధన్యవాదాలు.

– *వేణు (హైదరాబాద్)*

# మనమెవరో మనకి తెలుసా?

ఒకసారి నేను ఒక సినిమా స్టూడియోకి వెళితే, అక్కడ రావణాసురుడుగారు విలాసంగా సిగరెట్ తాగుతూ కనబడ్డాడు! ఆయన గోగా కపూర్. 'రామాయణ్' సీరియల్లో రావణాసురుడి పాత్రధారి. మాటల సందర్భంలో ఆయన ఒక విశేషం చెప్పారు.

"మేము కపూర్‌లమ్. అంటే పంజాబీలం. కానీ, ఒకప్పుడు ఈ కపూర్‌లు రష్యన్‌లు. తరాల క్రితం రష్యా నుంచి ఇండియాకి వచ్చి స్థిరపడిపోయారు కపూర్‌లు. రష్యన్‌లుగా ఉన్నప్పుడు మా ఇంటి పేరు కార్పోవ్. 'కార్పోవ్' అనే పేరే ఇక్కడి జనం నోళ్ళలో నాని 'కపూర్'గా మారింది. మాలో చాలామందికి ఇప్పటికీ రష్యన్‌ల పోలికలు ఉంటాయి. మరీ ముఖ్యంగా రాజ్‌కపూర్. ఆయన గులాబి రంగులో అచ్చం రష్యన్‌లాగే ఉండేవాడు" అన్నారు గోగా కపూర్.

రాజ్‌కపూర్‌కి రష్యాలో అసంఖ్యాకమైన అభిమానులు ఉండడమూ, 'ఆవారా హూ' పాట అక్కడ అపరిమితమైన జనాదరణ పొందడమూ కాకతాళీయం కావచ్చును.




ఆమధ్యన ఒకసారి చిత్రకారుడూ, రచయితా కూడా అయిన 'బాలి'గారు నాతో చెప్పారు.

"మేము ఇపుడు తెలుగు వాళ్ళమేగానీ, ఒకప్పుడు కాదు! మేము ఒరిజినల్‌గా ఫ్రెంచి వాళ్ళము. ఫ్రాన్స్ దేశపు నౌక ఒకటి తరాల క్రితం విశాఖపట్నపు తీరప్రాంతాల్లో మునిగిపోయింది. బతికి బయటపడగలిగిన నావికులు కొందరు ఇక్కడ స్త్రీలను పెళ్లి చేసుకుని స్థిరపడిపోయి 'పరాసు' వారిగా చలామణీ కావడం మొదలెట్టారు. వాళ్ళ సంతతి వాడనే నేను!" అన్నారు 'బాలి'గా ప్రసిద్ధులయిన మేడిశెట్టి శంకరరావు. ఆయన ఒక వాకింగ్ ఎన్‌సైక్లోపీడియా లాంటి వారు. కదిలిస్తే అనేకానేకమైన ఆసక్తికర విశేషాలు చెప్పగలరు. ఆయనచేత అవన్నీ రాయించి రికార్డు చేసి పెట్టడం మన బాధ్యత అని నేను భావిస్తున్నాను.

మన ఓన్ హైదరాబాద్‌లోనే నీగ్రో సంతతి జనాభా కూడా కొంత ఉంది. వనపర్తి రాజా గార్లలో ఒకరు అప్పట్లో అబిసీనియా దేశం వెళ్ళి, అక్కడ నల్ల జాతి వారిలో కొంతమందిని ఇండియాకు తీసుకువచ్చి, వాళ్ళకి మిలిటరీ ట్రైనింగ్ ఇచ్చి ఒక ఆశ్విక దళంగా చేశారు. రాజాగారు ఆ ఆశ్విక దళాన్ని నైజాం ప్రభువుకి సమర్పించారు. ఆ ఆశ్విక దళం ఉండిన స్థావరమే 'ఆఫ్రికన్ కేవలరీ గార్డ్స్' – అదే ప్రస్తుతం ఏ.సీ.గార్డ్స్‌గా చలామణీ అవుతోంది.

అప్పట్లో అబిసీనియా దేశాన్ని అరబిక్‌లో 'హబష్' అనేవారు. హబష్ దేశం నుంచి వచ్చారు గనుక వాళ్ళు హబసీలు అయ్యారు. ఆ పేరు మీదే 'హబ్సీగూడ' ఏర్పడింది. హైదరాబాదీ నీగ్రో సంతతి వారినే 'సిద్దీ'లు అని కూడా అంటారు. 'సిద్దీ అంబర్ బజార్' పేరు అలా వచ్చినదే!

అలాగే, అరేబియానుంచి వచ్చి ఇక్కడి నైజాం సైన్యంలో చేరిన వారిని 'చావూష్'లు అని అంటారు. చావూష్‌లు ఎక్కువగా చార్మినార్ దగ్గర 'బార్కాస్' లో ఉంటారు. సైనికులు ఉంటే బారక్స్ కాలక్రమాన 'బార్కాస్'గా మారింది.

ఒక రోజున నేను బస్సులో వెళ్తుంటే పక్కసీట్లో కూర్చున్న ఆసామీతో మాటలు కలిశాయి. తన పేరు ఫలాని 'బేగ్' అని చెప్పాడు ఆయన. "బేగ్ అంటే మొగలాయిల తాలూకు కదా?" అని అడిగాను నేను. నాకు సైతం కొన్ని విషయాలు తెలిసినందుకు ఆయన ఆశ్చర్యపోయి, "అవును! మేము మొగలాయీల తాలూకే! ఢిల్లీ పాదుషా ఔరంగజేబు గోల్కొండ మీద దండెత్తి వచ్చినప్పుడు తనతోబాటు కొంతమంది రాజవంశీయులనీ, బంధుమిత్రులనీ వెంటబెట్టుకు వచ్చాడు. గోల్కొండ పతనం తర్వాత వాళ్ళలో కొంతమంది ఇక్కడే స్థిరపడిపోయారు" అన్నాడు.

అసలు మొగలాయీలు అంటే మంగోలు జాతి వారని ఒక సిద్ధాంతం ఉంది. 'మంగోల్' అనే పదంలోంచి 'మొగలాయీ' అనే పేరు వచ్చిందంటారు. మొగల్ చక్రవర్తి బాబరు పూర్వీకులు ఒక వైపున చెంఘిజ్‌ఖాన్, మరొకవైపున తైమూర్ అని చెబుతారు. మంగోలియాలో చండ ప్రచండు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

మైనంపాటి భాస్కర్




# నీలి వెన్నెల

**కృష్ణపక్షమెరుగని చందమామలు – నట్టింట్లో నడయాడే చిన్నారులు – 'వసుంధర'**

**తా**తయ్యకి ఉన్నట్టుండి మెలకువ వచ్చింది. టైము చూస్తే నాలుగున్నర. సాధారణంగా ఈమధ్యన ఇంత తెల్లారగట్ట మెలకువ రావడం లేదు. ఏదో ఊహ అతని మనసులోకి రాగానే చిన్న చిరునవ్వు పెదవుల మీదకి వచ్చింది. తెల్లారితే ఆదివారం. వారం రోజులుగా ఎదురు చూసే ఆదివారం.

నిజానికి ఆదివారం అంటే అపురూపంగా భావించేకాలం దాటేపోయింది. ఉద్యోగంలో వున్నన్ని రోజులూ ఆదివారమంటే ఎంతో ఉత్సాహం. రిటైరయిపోయి, ఇంట్లోనే కాలక్షేపం అయినప్పుడు అన్ని రోజులు ఆదివారాలే! కానీ ఈమధ్య రెండేళ్ళుగా ఆదివారం అపురూపమైన రోజుగా మారింది. ఆదివారం అంటే నీలిమ వస్తుంది. వాళ్ళమ్మా నాన్నల చేతులు పట్టుకుని మధ్యన గెంతుకుంటూ వచ్చి తాతయ్యని చుట్టేస్తుంది. బామ్మ మెడ చుట్టూ చేతులు వేసి గారాలు పోతుంది. నీలిమ యింట్లో తిరుగుతుంటే ఇల్లంతా నీలి వెన్నెల పరచుకుంటుంది.

తాతయ్య తలుపు తీసుకుని బయట కొచ్చాడు. చల్లగా, హాయిగా వుంది. ఆ ముందు రోజే పౌర్ణమి. ఈ తెల్లారగట్ట తెల్లగా వెన్నెల నాలుగు దిక్కులా తెరలు దించింది. అక్కడక్కడ పక్షులు సుప్రభాతాలు మొదలు పెట్టాయి. రకరకాల పూలవాసనలు గాలిలో తేలివస్తున్నాయి.

జోళ్లేసుకుని బయుట కొచ్చాడు తాతయ్య.

ఆ వీధిలో ఇటూ అటూ పెద్ద పెద్ద ఇనుప గేట్లున్న యిళ్ళు మంచులో తడిసి చూడ మనోహరంగా వున్నాయి. ప్రతీ యింటి పిట్టగోడకీ మాలతీలతలు, జాజితీగెలు, కాశీరత్నాలు, మధుమాలతులు అల్లుకుని పూసిన పువ్వులతో చిన్నగాలికి ఊగుతున్నాయి. రాలిన పున్నాగపూలు, పారిజాతాలు తోటలోని గులాబీల పరిమళాలతో పోటీపడుతున్నాయి.

తాతయ్య పున్నాగ పూలని, పారిజాతాలని ఏరడం మొదలు పెట్టాడు. రాలిన బాదం ఆకులు మూడు చేర్చి, తడిసిన నేలమీద అప్పుడే రాలిన పువ్వులు ఏరి పొట్లం కట్టాడు. తెలతెలవారుతున్న ఆవేళ వీధిలో నడుస్తుంటే ఎంతో బాగుంది – ఒక్క క్షణం మనసులో పశ్చాత్తాపం కలిగింది. ఇంత చక్కటి ప్రకృతిని చూడకుండా, అనుభవించకుండా, వేడెక్కిన పరుపు మీద దొర్లుతూ, దోమల ఘాటు మందు పీలుస్తూ, గరగరమంటూ తిరిగే ఫ్యాను గాలికి శరీరాన్ని వదిలేసి, అదే ఎంతో సుఖమని భ్రమిస్తున్నానే అని బాధ అతనికి కలిగింది.

ఇంటివైపు అడుగులేస్తుంటే జాగింగ్ చేసేవాళ్ళ సందడి మొదలైంది. మిలటరీ బెటాలియన్లలా లయబద్ధంగా సాగిపోతున్నారు. నీలిమ మాటలు గుర్తుకొచ్చి ఆనందం గుండెలంతా నిండింది – ఇంట్లో అడుగు పెడుతూనే పూలు టేబులు మీద పోశాడు.

"ఈ పూలెంత బాగున్నాయి. పారిజాతాలు చూసి ఎన్నాళ్ళయిందో" అంది బామ్మ.

"అవును. కాస్త ఓపిక చేసుకుని నాలుగడుగులు వేస్తే హాయిగా వుంటుంది"

తాతయ్య కాఫీ తాగుతూ ఆలోచనలో పడ్డాడు. ఎప్పుడూ లేనంతగా తను ఎదురు చూస్తున్నాడు. తీరా ఈ రోజు వీలుపడటం లేదని అబ్బాయి ఫోను చేస్తే....మళ్ళీ వారం రోజులు నీలిమ కోసం ఎదురు చూడాలి.

అతని ఆ ఊహ అతనికెంతో నిరుత్సాహం కలిగిస్తోంది. ఏదో నిరాశ.

"ఏమిటలా సీరియస్ ఆలోచన" అంది బామ్మ.

"అబ్బే ఏం లేదు. వీళ్ళొస్తారు కదా"

"రాత్రి ఫోను చేసి చెప్పాడుగా"

తాతయ్య గుండె దడదడ –

"ఏమని?" – గొంతులో ఆత్రం.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**ఇంద్రగంటి జానకీబాల**

# జీవనవేళ

**'శివాని'**

మిత్రుడి దగ్గర వీడ్కోలు తీసుకుని, గుమ్మం ముందే ఆగిన రిక్షా ఎక్కబోతూ, తటపటాయింపుగా ఆగిపోయాడు గౌరీనాథం.

'రేవు దగ్గరకు పోనీ' అనబోయిన అతని మాటలు పెదవులవెనకే అణిగి పోయాయి. వెనకే యింకా నిల్చుని యిటే చూస్తున్న అతని మిత్రుడు రాజారాం,

'ఏరా, ఆగిపోయావ్....ఏదన్నా మర్చి పోయావా ఏం?' అనడిగాడు ఆత్రుతగా ముందుకొస్తూ....

'మర్చిపోలేదురా...జ్ఞాపకం వచ్చింది ....' – గౌరీనాథం ఆ మాటలు వెంటనే అన్నా, ఆ తర్వాత ఒక్క క్షణం పాటతని గొంతు పెగల్లేదు.

'గుండె వచ్చి గొంతులో కొట్టాడుతోంది' – జ్ఞాపకం వచ్చిందనడానికసలెప్పుడైనా మర్చిపోతే గద.... మర్చిపోయా ననడానికసలు జ్ఞాపకం రాకుండా వుంటేగద...

'చెప్పరా నాన్నక...యీ లాంటి పోతే మళ్ళీ పన్నెండింటికే'.....

'రాజా! హైమవతి యీ వూళ్ళో వుంటోందని ఎవరో అనుకోగా విన్నాన్రా ....ఎలా వుందో....ఒక్కసారి చూడాలనుంది. నీకేవఁన్నా తన ఆచూకీ తెలసేమోననీ....' – గౌరీనాథం మిత్రుడి కళ్ళల్లోకి సూటిగా చూడలేక తల దించుకునే, ఒక్కో మాటా అతికష్టంతో పేరుస్తున్నాడు.

హైమావతి ఎవరో రాజారాంకి తెలికేం? అతను గౌరీనాథం భుజం మీద చెయ్యేసి సానునయంగా అన్నాడు.

'ఎందుకురా అంత మధనపడ్తావు? తిన్నగా శివాలయం వీధికెళ్ళి, 'కూచిపూడి' నాట్యం నేర్పే హైమమ్మగారిల్లెక్కడ అని అడుగు.... ఎవరన్నా చెప్తారు....నేనింతదాకా అటువేపు వెళ్ళలేదనుకో....ఆ మధ్య మా ఎదురింటావిడ పోరుపడలేక, వాళ్ళ పాప కొన్నాళ్ళు తన దగ్గర డాన్సు వెలగబెట్టింది....గట్టిగా అనకూడదుగానీ ...దేనికైనా పెట్టిపుట్టాల్రా....కాళ్ళూ, చేతులూ వుంటే మాత్రం డాన్సు వచ్చేస్తుందేమిటి? అది దైవదత్తమైన కళ...దాన్ని అందరూ అబ్బుకోలేరు....'

గౌరీనాథం వులిక్కిపడ్డాడు. మిత్రుడు తన తప్పిదాన్ని పరోక్షంగా ఎత్తిచూపిస్తున్నాడా? చూస్తే అలా అన్పించలేదెందుకో.

'నేనూ వద్దనుగాని...యివ్వాళ మా ఆఫీసులో పైవాడెవడో పట్నం నుండి వూడిపడ్తున్నాడు. పదింటిలోపే నేనుండాలక్కడ'

'ఫర్వాలేదురా...నేను నెమ్మదిగా కనుక్కుంటాలే...నడిచివెళ్ళే దూరమేనా?'

'నిస్సందేహంగా...కాని పాపం రిక్షా అబ్బిని పిలిచావుగా...ఆశతో చూస్తున్నాడు ....వాడికో పదో పరకో యిచ్చావంటే, సంతోషంగా తీసుకెళ్ళి శివాలయం వీధిలో దింపేస్తాడు....'

గౌరీనాథం రిక్షా ఎక్కి కూర్చున్నాడు.

'శివాలయం వీధికి పోనియవోయ్'

'ఎవురింటికి బాబూ?'...

'ఇల్లు వెతుక్కోవాలోయ్...డాన్స్ నేర్పిస్తూ వుంటుంది...ఆవిడింటికి....'

'హైమమ్మగోరిల్లా...తెలీకేం బాబూ... మీకాయమ్మ ఏమవుతారు?'

వచ్చినప్పట్నుండీ గమనిస్తూనే వున్నాడతను. గౌరీనాథం ముఖవర్ఛస్సునీ, ఫాలభాగాన తీరుగా తీర్చిదిద్దుకున్న విబూది రేఖలనీ, పదహారణాలా తెలుగువారి పంచకట్టునీ, తెల్లని చొక్కా మీద జరీఅంచు కండువానీ.......చెవికున్న పోగుల్నీ...మెడలో గొలుసునీ, దానిలోని పులిగోరునీ...ఎవరో మారాజుల బిడ్డ.....

'మా చుట్టాలమ్మాయి....' ముక్తసరిగా అనేసి వూరుకున్నాడు గౌరీనాథం...

రిక్షా సాగిపోతోంది...కాస్త యిరుకన్పించినా తీర్చి దిద్దినట్టున్న వీధుల గుండా....

గోదావరి పవిత్ర జలాలవల్ల ఆ నది ఒడ్డున వున్న వూళ్ళన్నీ, బాహ్యనేత్రాలకందని ఓ అలౌకిక సొబగుతో కన్పిస్తాయి అన్పించింది గౌరీనాథానికి...అతని కళ్ళ ముందున్నట్టుండి, చిన్నప్పటి జానకమ్మత్త ప్రత్యక్షమయింది. ఎందుకో తెలీదు... ఆవిడ తలంపుకి చిన్నారి చిగురుటాకులా కంపించిందతని హృదయం. తన తండ్రీ జానకమ్మత్తా ఒకే తీగెకి పూసిన రెండు పువ్వులు. తనకి వూహ తెలిసినదాది, అత్తే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# చోటి పరదా ఆట

యోచనకు ఆలోచనలతో పిచ్చెక్కి పోయేటట్లు ఉంది. తల బద్దలు కొట్టు కోవాలనిపిస్తోంది. గడియారము నాలుగు గంటలు కొట్టింది. యోచన ముగ్గురు పిల్లల తల్లి – ఇలా అనుకుంది.

ఇంకా తెల్లవారటానికి రెండు గంటలు.

తను ఎంతో అదృష్టవంతురాలను కుంది.

ఏమైందా అదృష్టం?

గత రెండు నెలల నుండి ఒకటే పోరా దుతోంది.

తన భర్త జగన్ పైలట్‌గా నుండటము వలన తనకు నెల రోజుల్లో సగము పైన సహాయము కూడా లేదు.

ఎవరిని అడుగుతుంది? ఎవరికి చెబు తుంది?

పిల్లలు ముగ్గరూ వాళ్ళ ఆటల్లో వాళ్ళుంటారు.

కవలలు సుమేష్, సుధేష్ కు ఇంకా ఏమి చెప్పినా అర్థము కాని స్థితిలో ఉన్నారు. వాళ్ళ మానాన వాళ్ళు స్కూలుకు వెడుతున్నారు. వస్తున్నారు.

పనిమనిషి రాధాబాయి ఉంది కనుక ఇంత ఉడకేసి పోస్తుంది.

బొంబాయిలో కొలాబాలో ఉన్నా ఇంటి పనులు కాకపోయినా బయటి పనులు చెయ్యవలసిందే కదా!

పెద్దవాడు....బుజ్జి వెధవ! యోగేష్. పట్టుమని పదేళ్ళు లేవు. వాడికే ఈ కష్టము. వాడికి ఫిట్స్!...గత నాలుగు నెలలుగా. నమ్మలేకపోతోంది. కడుపు తరుక్కుపోతుంది.

యోచనకు కళ్ళమ్మట ధారాపాతంగా కళ్ళలోంచి నీరు కారిపోతున్నాయి. కళ్ళు తుడుచుకుంటూనే ఆలోచిస్తోంది.

'నిన్న రాత్రి తలచుకుంటూనే భయమే స్తోంది. తొమ్మిది గంటలప్పుడు టీవీ చూస్తున్నవాడు కెవ్వున కేకవేసి కిందబడి చేతులు కాళ్ళు కొట్టుకుంటూంటే క్షణం నిశ్చేష్ట అయి వాడి తల పక్కకు వంచింది. చొంగంతా కారిపోయింది. కాళ్ళు చేతులు కొంకర్లు పోకుండా పట్టి ఉంచింది. రెండు నిముషాలు ఫిట్ అయినా ఎంత భయ పడిందో. వాడిని నెమ్మదిగా మంచము మీద పడుకోబెట్టింది.

డాక్టరుకి ఫోను చేస్తే ఇంట్లో లేరని చెప్పింది. ఆయన మాత్రం ఏం చేస్తారు?

అదే మందు కంటిన్యూ చేయమని చెబుతున్నారు ప్రతీసారి.

ఎందుకొస్తున్నాయి ఈ ఫిట్స్?

ఎందరి దేముళ్ళకు మొక్కుకొంది?

రాగి గాజు తొడిగింది. వాడు పాపము స్టయిలుగా ఉందని మురిసిపోతున్నాడు.

జగన్ హోమియోపతి కొన్నాళ్ళు ఇప్పి ద్దామని అన్నారు.

ఇ ఇ జి తీయించారు. రిసల్ట్ పాసిటివ్ వచ్చింది. ఎక్కడో ఫామిలీలో ఉందని అన్నారు. అది నిజమే మరి!

కానీ యోగేష్ దీనికి రెండు నెలల ముందు నుంచీ సరిగా ప్రవర్తించటము లేదు. దానికి దీనికి ఏమన్నా సంబంధం ఉందా?" అని అనుకుంటుండగా పాల వాడు కాలింగ్ బెల్ మోగించాడు ఎలాగో తెల్లారింది. కనుక తరువాత ఆలోచిద్దాము దాని గురించి – వాయిదా వేసి కాలకృత్యా లలో పడింది యోచన.

రాధాబాయి వచ్చేలోగా పిల్లలని లేపి పాలు కాచింది. అవి పిల్లలకు ఇచ్చి వాళ్ళ పుస్తకాలు అవీ సర్ది బ్యాగుల్లో పెట్టింది.

ఇక వాళ్ళు స్కూలుకు వెళ్ళేదాకా రాధా బాయి చూసుకుంటుంది.

యోచన యోగేష్ మంచము మీద కూర్చుని ఏదో పుస్తకము చదవటానికి ప్రయత్నించింది. కానీ మనసు నిలకడలేక యోగేష్ గురించి ఆలోచించింది.

ఆర్మయిటీ అని ఒక పార్సీ టీచరు 'మీ యోగేష్ ఫ్లోరాఫౌంటేన్‌లో క్రాస్ మైదాన్ దగ్గర ఒక్కడే నడుస్తూ కనిపిం చాడు. నన్ను చూడగానే పక్కసందులోకి వెళ్ళాడు. నేను అక్కడికి వెళ్ళాను. మరి కనిపించలేదు. మీరు వాడిని అంత దూరము ఒక్కడినే పంపిస్తారా? ఎంత డేంజరో తెలుసా?' అని యోచనతో ఇంటికి వచ్చి మరీ చెప్పింది.

ఆ విషయము తనకి తెలియదని, 'అయినా స్కూలు టైములో ఎలా వెడ తాడు?' అని ఎదురు ప్రశ్నించి 'వాడి పోలి కలో ఇంకెవరైనా ఉన్నారేమో, అయినా కనుక్కుంటాను' అని చెప్పి పంపించింది. కానీ వాడిని కనుక్కోలేదు.

తరువాత వారములో 'యోగేష్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

సాయిలక్ష్మి

# అనగనగా ఒక మహారాణి...

## కథాపీఠం

> ***గాయం మాన్పే శస్త్రచికిత్సకి మత్తుమందు అర్థవంతం. మరి – గాయం చేసే అస్త్రవిన్యాసానికి సంప్రదాయపు మత్తు? ఇదీ మన మహిళల సందిగ్ధం...***
>
> ***– 'వసుంధర'***

ఇల్లంతా ఒక్కసారిగా నిశ్శబ్దమైపోయింది. పెళ్ళివారితో పాటు వచ్చిన అతిథులంతా వెళ్ళిపోయారు.

తమను సాగనంపేందుకు స్టేషను వరకూ రమ్మని పెళ్ళికూతురు లలితని కాబోయే అత్తగారు వెంటబెట్టుకు తీసుకెళ్ళింది. లలిత తర్వాతది శ్రీదేవి తెల్లవారి పరీక్ష ఉందని గదిలో చదువుకుంటోంది.

వెంకమ్మతో పాటు పెరట్లోకి, ఇంట్లోకి తిరుగుతూ శ్రీలక్ష్మి ఎక్కడివక్కడ సర్దిస్తోంది. ప్రొద్దుట్నుంచీ ఆ ఇంట్లో ఒక పండుగ వాతావరణం అలుముకుంది. పట్టుచీరెల గరగరలు, అగరు పరిమళాలు, పూల సువాసనలు ఇల్లంతా కమ్ముకున్నాయి.

శ్రీలక్ష్మి మనసు కృంగిపోయింది ఆ రోజు నలుగురు మధ్య జరిగిన సంఘటనతో. ఇలాటి అనుభవాలు నిత్యం ఎదుర్కొంటున్నవే. కాని కాబోయే వియ్యాల వారిముందు, వారి బంధువులందరి సమక్షంలో....ఆ సన్నివేశం ఆమె మనసును పదే పదే గ్రుచ్చుతోంది.

గుమ్మానికి పచ్చగా మెరుస్తున్న మామిడాకు తోరణాల్ని చూస్తూ మనసుని చిక్కబట్టుకుంటోంది.

లోపల చదువుకుంటున్న శ్రీదేవి వంటింటివైపు వచ్చి తల్లి కోసం చూసింది. వెంకమ్మ తోమిన గిన్నెలు, పళ్ళేలు సర్దిపెడుతోంది.

'వెంకమ్మా! అమ్మేది?'

'వీధి వరండాలో ఉన్నట్టున్నారమ్మా'

తల్లి ముఖం చిన్నబోయి ఉండటం గమనించింది. దగ్గరగా వచ్చి, 'అమ్మా! అలసటగా ఉందా? కాఫీ తెచ్చిపెట్టనా?' అడిగింది.

'వద్దు శ్రీలూ, నువ్వు వెళ్ళి చదువుకో. అసలే ఈ రోజు అంతా హడావుడితో సరిపోయింది. వెళ్ళు'

తల్లి గాంభీర్యం చూసి ఆమె ఒంటరిగా ఉండాలనుకుంటోందని గ్రహించింది.

❖ ❖ ❖

కళకళలాడుతున్న కూతురి ముఖం చూసి తన దృష్టే తగులుతుందని భయపడింది శ్రీలక్ష్మి. పెరట్లోకి తీసుకెళ్ళి కాస్త ఉప్పు తీసింది.

'ఏమిటమ్మా, నీ చాదస్తం' – లలిత విసుగుని ఆవిడ లెక్కచెయ్యలేదు.

'అమ్మా! నేనిప్పుడు భోజనం చెయ్యను. నాకు వడ్డించకు' అంటూ గదిలోకి వెళ్ళిపోయింది.

తన ఒక్కడికే వడ్డించడం చూసి, 'ఏం మీరెవ్వరూ వడ్డించుకోలేదేం?' – విశ్వనాధం ప్రశ్న.

'పిల్లలు తర్వాత తింటామన్నారు'

'ఇప్పటికే ప్రొద్దుపోయింది. ఇంకెప్పుడు? అందరికీ వడ్డించు' అన్నాడాయన భోజనం ముందు కూర్చుని.

'పోనీ....' భార్య మాటల్ని మధ్యలోనే త్రుంచి,

'వడ్డించు' అని, 'లలితా' అంటూ కేకపెట్టాడు.

'నేనిప్పుడు తినను నాన్నా'

కూతురి గొంతులో నిరశన ఆయన దృష్టిని దాటిపోలేదు.

'ఏం, ఎందుకని'

'తినాలని లేదిప్పుడు'

కూతురి పెంకి సమాధానం విని ఆయన చిరాకు పడ్డాడు.

'ఏమిటీ పెంపకం? ఇది చూసేనా గర్వపడుతూంటావ్? – ఆయన కోసం భార్య వైపు తిరిగింది.

'నాన్నా! అమ్మని ఏమీ అనకండి.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**ఎస్.అనూరాధ**

# బంధితుడు

శ్రీరాముని మందిరం గాఢాంధకారంలో ఉంది. దీపం వెలిగించే సాహసం కూడా చేయలేదెవరూ.

ఆ రాత్రి రాముని ఒంటరితనాన్ని భగ్నం చేసే సాహసం లేదెవరికి. రాత్రి గడుస్తోంది.

రాముని పక్కన సీత లేదనీ, మరి రాదనీ తెలిసినా సూర్యోదయ మవుతుంది. పక్షులు పాడతాయి. పూవులు వికసిస్తాయి. అది



ప్రకృతి ధర్మం.

ప్రకృతి ధర్మం మారదు. మారితే ప్రపంచానికి ప్రళయమే.

మానవ ధర్మాలు మారతాయి. మనుషులే మారుస్తారు. ఆ మార్పులకు తట్టుకోలేక తల్లకిందులవుతారు. నెమ్మదిగా అలవాటు పడతారు. అలవాటు స్థిరమయ్యాక మళ్ళీ మార్పు కోరుకుంటారు. మానవధర్మం కాలధర్మమవుతుంది. కాలధర్మం మానవ ధర్మమవుతుంది. ఈ రెండు మార్పుల సంధి సమయంలో ఆ మార్పులకు కీలకంగా ఉన్న వ్యక్తుల జీవితాలు తల్లకిందుల వుతాయి.

రాముడిప్పుడు అదే పరిస్థితిలో ఉన్నాడు.

ఆర్య ధర్మ పరిరక్షణ పరివ్యాప్త బాధ్యతను బాల్యం నుంచీ గురువులు రాముని చేతిలో ఉంచారు.

రాజ్యం గురించి, రాజధర్మం గురించి పాలన గురించి, ప్రజల గురించి, క్షాత్ర ధర్మాల గురించి రాముడిని పారంగతుడిని చేశారు.

ఆ ధర్మమే ఇపుడు రాముని కంఠంలోంచి హృదయంలోకి జారుతుంది. అది గరళంలా ఉంది.

శివుడు గరళాన్ని కంఠంలో నిలిపితే లోకకల్యాణమైందంటారు.

శ్రీరాముడు గరళాన్ని మింగితే తప్ప లోకకల్యాణం జరగ దన్నారు.

రాముడు మింగాడు.

భరించలేని యాతన. హింస.

ఒంటరితనం. భయంకరమైన ఒంటరి తనం.

చిన్నతనంలో చిలిపి చేష్టలు ఏం చేశాడో,

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఓల్గా